అధిక ఊగిసలాట



సమీక్ష : వరుసగా మూడో వారమూ మార్కెట్ లాభాల్లో ముగిసింది. అమెరికా తయారీ గణాంకాలు, భారత వాహన విక్రయ గణాంకాలతో మార్కెట్ సానుకూలంగా ప్రారంభమైంది. ఆ తరువాత ఊసగిలాటలో సాగింది. ముఖ్యంగా తొలి త్రైమాసిక ఫలితాల ముందు మదుపర్లు జాగ్రత్తగా వ్యవహరించడంతో స్థిరీకరణ దిశగా పయనించింది. అయితే ఎఫ్ఐఐల కొనుగోళ్ల జోరు కొనసాగడంతో పాటు ఆహార ద్రవ్యోల్బణం కిందకు దిగిరావడంతో శుక్ర వారం సెన్సెక్స్ 19132 వద్ద 9 వారాల గరిష్ఠాన్ని చేరింది. అంతర్జాతీయ ప్రతికూలతల వల్ల వారం మొత్తానికి 95 పాయింట్ల లాభం పొందింది. 18858 వద్ద ముగిసింది.

ఎఫ్ఐఐల పనితీరు ఎఫ్ఐఐలు రూ.5754 కోట్ల నికర కొనుగోళ్లతో తమ ధోరణిని కొనసాగించగా.. ఫండ్లు రూ.252 కోట్ల నికర కొనుగోళ్లు చేశాయి.

రంగాల వారీగా స్టిరాస్తి, వినియోగదారు వస్తువుల సూచీల్లో కొనుగోళ్లపై ఆసక్తి కొనసాగింది. మెరుగైన విక్రయాల గణాంకాల కారణంగా వాహన రంగం రాణించింది. అంతర్జాతీయ లోహ ధరలు పతనం కావడం; కొత్త మైనింగ్ బిల్లు కారణాల వల్ల లోహ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. అంతక్రితం వారం ర్యాలీ పొందిన ఎఫ్ఎమ్సీజీ స్క్రిప్లు లాభాల స్వీకరణకు గురయ్యాయి. చమురు-గ్యాస్ కౌంటర్లోనూ విక్రయాలు కనిపించాయి. లాభపడ్డ, నష్టపోయిన షేర్ల నిష్పత్తి 3:5గా నమోదవడం విక్రయాల ఒత్తిడి మార్కెట్ అంతా వ్యాపించిందన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది.

భవిష్యత్ అంచనా గత వారం మార్కెట్ 200 రోజుల చలన సగటు (డీఎమ్ఏ) స్థాయిల్ని అధిగమించలే కపోయింది. ప్రస్తుత 200 డీఎమ్ఏ స్థాయి అయిన 19132 సెన్సెక్స్కు గట్టి నిరోధంగా పనిచేయనుంది. ఈ స్థాయి కంటే ఎగువన మార్కెట్ ముగిస్తే మాత్రం స్వల్పకాల ఊర్ధ్వ ముఖ ధోరణిలోకి అడుగుపెట్టొచ్చు. 18552 దిగువన స్థిరపడితే మార్కెట్ స్వల్ప కాల అధోముఖ ధోరణిలోకి మళ్లీ ప్రవేశించే అవకాశాలున్నాయి.

ప్రభావిత అంశాలు ఎఫ్ఐఐల ధోరణిని, పారిశ్రామికోత్పత్తి సూచీ గణాంకాలను పరిశీలించాల్సి ఉంటుంది. 14న వెలువడే జూన్ నెల ద్రవ్యోల్బణ గణాంకాలు; త్రైమాసిక ఫలితాలు; దేశీయంగా రుతుపవనాలు; అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు, యూరో జోన్ సంక్షోభం, అమెరికా తయారీ, నిరుద్యోగ, ఐఐపీ గణాంకాలనూ మార్కెట్ సునిశితంగా గమనించొచ్చు.

తక్షణ మద్దతు స్థాయిలు: 18683, 18494, 18269; తక్షణ నిరోధ స్థాయిలు: 19131, 19377, 19626

స్వల్పకాలంలో మార్కెట్లో అధిక ఊగిసలాటలు చోటు చేసుకోవచ్చు.

–సతీశ్ కంతేటి, జెన్ మనీ